నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
03.
6 డిసెంబర్ 2023
పేజీలు 8

### తెలంగాణకు అవార్డు

వరల్డ్ ఫుడ్ ఇండియా-2023లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీం (పీఎంఎఫ్ఎంఈ) పథకం అమలులో అవుట్ స్టాండింగ్ ఫెర్ఫార్మర్ అవార్డుకు తెలంగాణ ఎంపికయ్యింది. ఢిల్లీలో నవంబర్ 8న జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర అధికారులు అఖిల్ గవార్, సుష్మలకు ఈ అవార్డును అందజేశారు.

# శైలి సంఘాన్ని ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేశారు?

గత వారం 6వ పేజీ తరువాయి..


**గ్రాంథిక భాషా వాదులు**

1) జయంతి రామయ్య పంతులు
2) వేదం వెంకటరాయ శాస్త్రి
3) వావికొలను సుబ్బారావు
4) కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి
5) కొమర్రాజు లక్ష్మణ రావు
6) శ్రీపాద కృష్ణమూర్తి

**వ్యవహారిక భాషా వాదులు**

1) గిడుగు రామమూర్తి పంతులు
2) గురజాడ వెంకట అప్పారావు
3) పి.టి. శ్రీనివాస్ అయ్యంగార్
4) జె.ఎ. యేట్స్ దొర
5) పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి
6) శేషగిరిరావు

- ఏవీఎన్ కళాశాల (విశాఖపట్నం) 1910 మే 14న ఉపాధ్యాయ సమావేశం ఏర్పాటు చేశారు.
- ఈ సమావేశంలో గిడుగు రామమూర్తి వ్యవహారిక భాషా ఉద్యమాన్ని ప్రారంభించారు.
- ఇతని ప్రోత్సాహంతో గురజాడ గ్రామ్య వాడ విచారం (1910), వాడుక భాష గ్రామ్యం అనే గ్రంథాలు రాశారు.
- 1911లో మద్రాసులో వ్యవహారిక భాషా సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదర్భంగా గ్రాంథిక భాష, వ్యవహారిక భాష కాకుండా సరళ గ్రాంథికంలో రచనలు చేయాలని చెప్పారు.
- 1911లో జయంతి రామయ్య పంతులు ఆంధ్ర సాహిత్య పరిషత్ అనే సంస్థను కాకినాడలో ఏర్పాటు చేశారు. ఇతను గ్రాంథిక భాషకు నాంది పలికాడు.
- సూర్యారాయాంధ్ర నిఘంటువు
- శివతత్వ సారం
- రాయవాచకం
- శాసన పద్య మంజరి అనే గ్రంథాలు గ్రాంథిక భాషలో రాశాడు
- 1912, సెప్టెంబర్ 12న జారీ అయిన జీవో నంబర్ 3098 ప్రకారం వ్యవహారిక భాషలో పుస్తకాలను ముద్రించుకోవచ్చు.
- 1912 సెప్టెంబర్ 20న గవర్నమెంట్ జీవో 3098ను రద్దు చేసి మరొక జీవోను జారీ చేసింది.
- స్కూల్ ఫైనల్ విద్యార్థులు పరీక్షలను గ్రాంథిక భాషలో గాని, వ్యవహారిక భాషలో గాని రాసుకోవచ్చు అని జీవో ఇచ్చింది. దీనికి కారణం గ్రాంథిక వాదులు.
- 1912, సెప్టెంబర్ 29న స్కూల్ ఫైనల్ విద్యార్థులు ఏ భాషలో రాయాలి అనే అంశాన్ని స్కూల్ యాజమాన్యం ఇష్టప్రకారం నిర్వహించాలి అని చెప్పింది.
- 1913 జూన్ 10న మద్రాస్ ప్రభుత్వం జీవో నంబర్ 20ని జారీ చేసింది. దీన్ని చీకటి జీవో అంటారు. ఇందులో వ్యవహారిక భాష ప్రాధాన్యం తగ్గించారు. గ్రాంథిక భాషకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది.
- జీవో నంబర్ 20కి వ్యతిరేకంగా గురజాడ అప్పారావు డీసెంట్ పత్రం (అసమ్మతి పత్రం)ను విడుదల చేశారు.
- గిడుగు ఏ మెమొరాండం అన్ మోడ్రన్ తెలుగు ప్రోజ్
- జయంతి రామయ్య పంతులు 'ఏ డిఫెన్స్ ఆఫ్ లిటరేచర్ తెలుగు' రాశారు.
- జయంతి రామయ్య ఉక్తి గెలిచెను అన్నది- వడ్డాది సుబ్బరాయ కవి
- గిడుగు నీ గంజాం జిల్లాకి వెళ్లిపో అన్నది 'పానుగంటి లక్ష్మీ నరసింహ'




- 1916 కొవ్వూరు సభలో గిడుగు రామమూర్తి పంతులు జీవద్భాష ప్రాధాన్యం తెలియజేస్తూ ఉపన్యాసం ఇచ్చారు.
- 1919 కందుకూరి వీరేశలింగం 'వర్తమాన భాషా ప్రవర్తక సమాజం' అనే సంస్థను ప్రారంభించారు.
- వజ్జల చిన్న సీతారామ శాస్త్రి ఆంధ్ర భాషా శాసనం గ్రంథం రాశారు.
- గిడుగు తెలుగు అనే పత్రికను ప్రారంభించారు. ఆ పత్రిక మొదటి పేజీలో సరస్వతి దేవి ఫొటో ఉంటుంది.
- 1940 జనవరి 15న మద్రాసులోని ప్రజామిత్ర పత్రికా కార్యాలయంలో గిడుగువారి తుది విన్నపం అనే పేరుతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పత్రిక సంపాదకులు వచ్చారు.
- తాపీ ధర్మారావు, న్యాపతి సుబ్బారావు వచ్చారు.
- 1937 జనవాణి పత్రిక సంపాదకుడు తాపీ ధర్మారావు వ్యవహారిక భాషలో ముద్రించారు.
- 1940 జనవరి 22న గిడుగు రామమూర్తి మరణించారు.
- తర్వాత వ్యవహారిక భాషా ఉద్యమాన్ని నడిపింది గురజాడ, శ్రీశ్రీ
- వ్యవహారిక భాషా ఉద్యమాన్ని ఆకాశం అంత ఎత్తుకు తీసుకొని వెళ్లింది- శ్రీశ్రీ
- 1965లో పింగళి లక్ష్మీకాంతం అధ్యక్షతన శైలి సంఘం ఏర్పాటు చేశారు. దీనిలో పాఠ్యపుస్తకాలను ఏ భాషలో ముద్రించాలి అని ఉంది.
- 1966లో జె.పి. గ్విన్ కమిటీని ఏర్పాటు చేశారు.
- 1968లో తెలుగు అకాడమీని ఏర్పాటు చేశారు.
- 1966- అధికార భాషా శాసనం
- 1969 వ్యవహారిక భాషా ఉద్యమానికి ప్రభుత్వం మద్దతు ఇచ్చింది.
- 1969 ఎస్వీయూ (తిరుపతి) విద్యార్థులు పీహెచ్‌డీ థీసెస్‌ను వ్యవహారిక భాషలో రాసుకోవచ్చు.
- 1973 ఏయూ పీహెచ్‌డీ వ్యవహారిక భాషలో రాసుకోవచ్చు.
- జె.ఎ. యేట్స్ దొర
- ఈయన ఆంగ్లేయుల తనిఖీ అధికారి.
- ఈయన గంజాం జిల్లాకు విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు విద్యాశాఖ తనిఖీ అధికారిగా నియమితులయ్యారు.
- ఇతను ఆంగ్లేయుడు అయినప్పటికీ వ్యవహారిక భాషకు కృషిచేసిన వ్యక్తి గిడుగును, గురజాడ దొరకి పరిచయం చేసింది ఈయనే.

**గురజాడ అప్పారావు**

1) గ్రామ్య శబ్ద విచారం (1910-నవంబర్ 24)
2) వాడుక భాష - గ్రామ్యభాష
3) కళింగదేశ చరిత్ర
4) ఆధునికాంధ్ర రచనా
5) కన్యాశుల్కం
6) డీసెంట్ పత్రం/ అసమ్మతి పత్రం (దీన్ని జీవో నెం. 20కి వ్యతిరేకంగా రాశాడు)

**గిడుగు రామమూర్తి పంతులు**

1) ప్రాదెనుగుకమ్మ
2) ఆంధ్రభాషా భిషక్కుల భాష, భేషజం (దీన్ని వేదం వెంకటరాయ శాస్త్రిని ఉద్దేశించి రాశారు)
3) ఏ మెమొరాండం ఆఫ్ మోడ్రన్ తెలుగు
4) ఏ మెమొరాండం ఆఫ్ మోడ్రన్ తెలుగు ప్రోజ్
5) తెలుగు, టీచర్ అనే పత్రికలను స్థాపించారు.

**పీటీ శ్రీనివాస అయ్యంగార్**

1) బీజగణితం
2) ఏవీఎన్ కళశాల ప్రిన్సిపల్ లాంగ్వేజ్ లైఫ్ అండ్ డెత్
3) లైఫ్ ఆర్ డెత్ ఏ ప్లే ఫర్ వెర్నాకులర్స్

**సెట్టి లక్ష్మీ నరసింహం**

1) గ్రీకుపురాణ కథలు (స్కూల్ ఫైనల్ విద్యార్థులకు)
2) వసంత సేన

**తాతా సుబ్బారాయ శాస్త్రి-** ఆంధ్రభాషా సంస్కరణం

**పురాణ పండ మల్లయ్య శాస్త్రి -** ఆంధ్రభాషా సంస్కరణ విమర్శనం

**మల్లాది సూర్యనారాయణ-** గ్రామ్యమా? గ్రాంథికమా?

**వజ్జల చిన్న సీతారామ శాస్త్రి-** ఆంధ్రభాష

**సూరి శాస్త్రి-** ది గ్రామ్య కాంట్రవర్సి

**గిడుగు సీతాపతి-** (గిడుగు రామమూర్తి కుమారుడు) నన్నయభట్టు సీసపద్య భేదం, చందోరహస్య దర్పణం, అఖండవది

**బుర్రా శేషగిరి రావు-** విమర్శాదర్శం

**పానుగంటి లక్ష్మీ నరసింహ-** గ్రామ్యవాదుల భాషా వాదం

**జయంతిరామయ్య పంతులు-** ఏ డిఫెన్స్ ఆఫ్ లిటర్సీ తెలుగు

**వేదం వెంకటరాయ శాస్త్రి-** నాగానందం (నాటకం)

**ప్రసన్న రాఘవ-** విమర్శ

**వేదం వెంకట చలమయ్య-** విధి లేక వైద్యుడు

- సరళ గ్రాంథికాన్ని ప్రవేశ పెట్టాలి అని సూచించింది- 'పానుగంటి లక్ష్మీ నరసింహ', 'చిలకమర్తి లక్ష్మీ నరసింహ'
- శైలి సంఘానికి అధ్యక్షుడు- పింగళి లక్ష్మీకాంతం

**గిడుగు కొటేషన్స్**

- వ్యవహారిక భాష తల్లివలే ప్రేమ పాత్రం
- ప్రాచీనాంధ్ర భాష నాయకుల మూల పుటమ్మ వలే పూజ్యురాలు
- స్వభాష స్వగృహం వంటిది
- జీవద్భాషకు నియమకారుడు రచయితే. కానీ లాక్షణికుడు వ్యాకరణ కర్త కాదు
- దేశభక్తి అంటే దేశం మీద ప్రేమకాదు భాష మీద ప్రేమ
- మాట్లాడుతున్న భాషను విడిచిపెట్టి మాతృ భాష అయిన గ్రాంథికాన్ని పూజించడం ఆకలితో మాడిపోతున్న వారికి అన్నం పెట్టకుండా నూతన బ్రాహ్మణుడు శ్రాద్ధ భోజనం పెట్టినదానితో సమానం.
- అది గిడుగు కాదు భలే పిడుగు- టేకుమళ్ల కామేశ్వరరావు

**మాండలిక భాష**

- ఒక నిర్దిష్ట ప్రాంతంలో మాట్లాడే భాషను మాండలిక భాష అంటారు.
- మాట్లాడే భాషలో అంతర్భాగంగా ఉంటుంది.
- సంఖ్యా వాచకాలు, క్రియావాచకాలు ఆ మాండలికానికే పరిమితమవుతాయి.
- మాండలిక భాషను ఉపభాష, ప్రాదేశిక భాష అనే పేర్లతో పిలుస్తారు.
- మాండలిక భాషను ఆంగ్లంలో డయలెక్ట్ అని పిలుస్తారు.
- మాండలికం మీద మొదటిసారిగా పరిశోధన చేసిన వ్యక్తి- జార్జ్ వెంకయర్ (జర్మనీ)
- మాండలికాల మీద ఎక్కువ పరిశోధన చేసిన దేశం- ఇంగ్లండ్
- మాండలికాల మీద ఎక్కువ పరిశోధనలు చేసిన రాష్ట్రం- కేరళ

**నిర్వచనాలు**

- ప్రతి వ్యక్తి మాట్లాడేది మాండలికం, మాండలిక స్వరూపమే భాష- మాక్స్ ముల్లర్
- హిమనీ- భాషలోని ప్రాంతీయ భేదాలు ఉండటాన్ని మాండలికం అని పిలుస్తారు.
- బొడ్డుపల్లి పురుషోత్తం- మండలంలో ప్రజలు మాట్లాడే భాష మాండలికం.
- గంటిజోగి సోమయాజి- మండలం అంటే గుంపు లేదా రాశి ఒక జాతి జనులకు గాని ఒక సంఘానికి సంబంధించిన విభాగాన్ని మండలంగా పిలుస్తారు. అట్టి మండలాల్లో ఉండేదే మాండలికం.
- మాండలికాలు సామాజిక పరిస్థితులు, భౌగోళిక పరిస్థితులు, వలసల పరిస్థితుల ఆధారంగా ఏర్పడ్డాయి.
- ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి- విభజనకు మూడు ఏపీ (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్)
- ఈ 23 జిల్లాలను 4 మాండలికాలుగా విభజించారు.

  1) పూర్వ మండలం- శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, గంజాం జిల్లాలు
  2) మధ్య మండలం- తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు
  3) ఉత్తర మండలం- తెలంగాణలోని 10 జిల్లాలు
  4) దక్షిణ మండలం- రాయలసీమలోని 4 జిల్లాలు (కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం), నెల్లూరు, ప్రకాశం

**పూర్వమండలం**

- పూర్వ మండలంపై ఒడిశా రాష్ట్ర ప్రభావం ఉంటుంది.
- అనపకాయ- సొరకాయ
- గంటీలు- సజ్జలు
- ఉండ- చక్రం
- పూజ- కాడి
- పోము- పోగు
- గునపము- గడ్డపార
- మదుము- తూము
- ఈరకత్తి- వియ్యపురాళ్లు
- చోళ్లు- రాగులు
- ఎలుగు- కంచె
- సొమ్ములు- పశువులు
- భోగట్టా- సమాచారం
- బుగత- యజమాని
- ఓబులు/ ఉభాలు- ఉడుపులు, నాట్లు
- కంబారీ- జీతగాడు
- బేపి -కుక్క
- పన్నె - దువ్వెన

**మధ్య మండలం**

- మధ్యమండలం అత్యంత ప్రామాణిక భాష
- ఈ మండలంపై సంస్కృత భాషా ప్రభావం ఎక్కువగా ఉంటుంది.
- నన్నయ మధ్యమండలంలోని పదాలు అయిన దారుణం, నీతర్థం అనే పదాలు ఉపయోగించారు.
- చేద బావిలో నీరు తోడే పరికరం....

**దక్షిణ మండలం**

- ఈ మండలంపై తమిళం, కన్నడ భాషల ప్రభావం ఎక్కువగా ఉంటుంది.
- కపిల- మోట
- రాగి- తమిదెలు
- విసుర్రాయి- తిరగలి
- బొరుగులు- మరమరాలు
- చిత్రాన్నం- పులిహోర
- గోగాకు- గోంగూర
- ఎనుమ- గేదె
- గాను- చక్రం

**కన్నడ భాష నుంచి వచ్చిన పదాలు**

- బీగం- తాళం
- బాలెపండు- అరటిపండు
- ఈలకత్తి- కత్తిపీట
- బాడుగ- అద్దె
- ఓళిగలు- బొబ్బట్లు

**తమిళభాష నుంచి వచ్చిన పదాలు**

కపిల-మోట
తరి- మాగాణి
సాపాటు- భోజనం
ఆళ్వారు, పిళ్లై

**ఉత్తర మాండలికం**

- ఈ మండలంపై ఉర్దూ, మరాఠీ, కన్నడ భాషల ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

దువ్వనేల- ఇసుకనేల
పెండ- పేడ
దవఖానా- హాస్పిటల్
పుంటికూర- గోంగూర
చిట్టి- చిలప
ఉర్దూ పదాలు- తారీఖు, మన్సబ్, ఆఖరి, జమానా, ఫౌజుదారు (సైనికాధికారి)

**మరాఠీ పదాలు**

- చెక్కడ బండి- గూడు బండి
- గిరక- బావి గిలక
- లోట- గ్లాసు
- మహారాష్ట్రలోని చంద్రాపూర్‌లో కొంటార్, గొలారి, తెలుగు మాండలికం మాట్లాడతారు.
- ముంబైలో కామరీలు- కామ్య అనే తెలుగు మాండలికం
- వడారి- క్వారీ పనిచేసేవారు. తెలుగు మాండలికం
- కర్ణాటకలోని బెలగాంలో దాసరి అనే తెలుగు మాండలికం మాట్లాడే వర్గం వారు ఉన్నారు. వీరు ఏపీలో దాసరులుగా పిలుస్తారు.
- బేరాడులు- సంచారజాతి ప్రజలు- బెలగాం ప్రాంతంలో ఉన్నారు. వీరు కూడా తెలుగు మాండలికం మాట్లాడతారు.

గణేష్
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్

